క్లుప్తంగా

నేడు శ్రీత్యాగరాజస్వామి ఆరాధనోత్సవం

తిరుపతి కల్చరల్: ఎస్వీ సంగీత, నృత్య సంగీత కళాశాలలో గురువారం ప్రముఖ వాగ్గేయకారు డైన కర్ణాటక సంగీత సామ్రాట్ శ్రీత్యాగరాజ స్వామి వారి 176వ ఆరాధనోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. పుష్యబహుళ పంచమి నాడు పరవదించిన సందర్భంగా వాగ్గేయకార వైభవం కార్యక్రమంలో భాగంగా టీటీడీ ఈ కార్యక్రమాన్ని చేపట్టనుంది. ఈ మేరకు కళాశా లలో ప్రిన్సిపాల్ ఎం.సుధాకర్ ఆధ్వర్యంలో ఇందుకోసం ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆరాధ నోత్సవంలో భాగంగా కళాశాల ఓపెన్ ఆడిటో రియంలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు దివ్యనామ సంకీర్తనలను తిరువ య్యార్ పద్ధతిలో బృందగానం చేయనున్నారు.

విద్యార్థులకు సర్టిఫికెట్లు


సర్టిఫికెట్లు అందుకున్న విద్యార్థులు

తిరుపతి ఎడ్యుకేషన్ : బౌన్స్ ఫిట్‌నెస్ సెంట ర్‌లో మంగళవారం జెన్ కరాటే డూ షిటో రియా అసోసియేషన్ ఆధ్వర్యంలో కరాటేలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమా నికి ఏపీ, టీఎస్ చీఫ్, చిత్తూరు జిల్లా చీఫ్ కె.ప్రతాప్, కేఎస్.ముస్తఫాలు హాజరై విద్యా ర్థులకు శిక్షణ అందించి సర్టిఫికెట్లు అంద జేశారు. కార్యక్రమంలో కోచ్‌లు సురేష్, ఇర్ఫా న్, ఉదయ్, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు నిబంధనలు తప్పనిసరి


రోడ్డు సేఫ్టీ బేనర్లతో భద్రతపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

పాకాల : భద్రతా దృష్ట్యా ప్రజలు రోడ్డు నియ మాలను తప్పనిసరిగా పాటించాలని సీఐ రాజ శేఖర్ తెలిపారు. మండల పరిధిలోని పూతలప ట్టు–నాయుడుపేట జాతీయ రహదారిపై రోడ్డు భద్రతపై వాహనదారులకు బుధవారం సీఐ అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ద్విచక్ర వాహనదారులను అపి హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరిం చారు. రోడ్డు సేఫ్టీ బేనర్లను ప్రదర్శిస్తూ భద్రతపై పోలీసులు, హైవే అథారిటీ సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హైవే అథారిటీ మేనేజర్ నందకుమార్ సిబ్బం ది పాల్గొన్నారు.

ఎన్‌ఆర్‌ఈజీఎస్ పనులపై గ్రామ సభ


పనుల వివరాలను వెల్లడిస్తున్న సోషల్ ఆడిట్ సిబ్బంది

పాకాల : మండలంలోని చెన్నుగారిపల్లి సచివాల యంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ సోషల్ ఆడిట్‌లో భాగం గా గ్రామ సభ నిర్వహించారు. స్థానిక సర్పంచ్ పి.కళావతి అధ్యక్షతన బుధవారం ఈ కార్యక్ర మాన్ని నిర్వహించారు. పంచాయతీలో ఈ ఆర్థిక సంవత్సరానికి మొత్తం ఖర్చుల వివరాలను వివ రించారు. ప్రభుత్వం కేటాయించిన నిధులు, చేప ట్టిన పనులను ప్రజలకు వినిపించారు. అనం తరం ప్రజాప్రతినిధులు, అధికారుల సమక్షంలో నిధుల వినియోగంపై ఆమోదం పొందారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కిషోర్‌కు మార్, ఏపీఓ కల్యాణి, ఫీల్డ్ అసిస్టెంట్ శోభావతి, సోషల్ ఆడిట్ సిబ్బంది పాల్గొన్నారు.

చేనేత వస్త్రాలను ప్రోత్సహిద్దాం


శిల్పారామంలో చేనేత మేళాలోని స్టాల్స్‌ను పరిశీలిస్తున్న ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

తిరుచానూరు: సంస్కృతి, సంప్రదాయాలకు దర్పణం పట్టే చేనేత వస్త్రాలను, చేనేత కార్మికులను ఆదరించి మరింత ప్రోత్సహించాలని తిరుపతి రూరల్ ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తెలిపారు. శిల్పారామంలో ఏర్పాటు చేసిన చేనేత మేళాను ఆయన బుధవారం సందర్శించి, చేనేత వస్త్రాలను కొనుగోలు చేశారు. ఆయన మాట్లాడుతూ మన తెలు గింటి పండుగ రోజున సంప్రదాయ దుస్తులు ధరించి సంప్రదాయ పద్ధతిలో పండుగను జరుపుకోవాలని చెప్పారు. తద్వారా చేనేత కార్మికులకు జీవనోపాధి కల్పించి ఆదరించిన వారమవుతామన్నారు. అనం తరం ఆయన చేనేత మేళాలోని అన్ని స్టాల్స్‌ను సంద ర్శించి చేనేత కళాకారులను అమ్మకాలు, వారి ఉత్ప త్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. చేనేత కళా కారులకు మరింత చేయూత నిచ్చేలా మరిన్ని కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్ర మంలో వైస్ ఎంపీపీ మాధవరెడ్డి, శిల్పారామం అధికారి ఖాదర్ వలీ, సిబ్బంది వరప్రసాద్‌రెడ్డి, పవ న్‌కుమార్‌రెడ్డి, రాధాక్రిష్ణ పాల్గొన్నారు.

ఇంటింటికీ చెవిరెడ్డి సంక్రాంతి కానుక

చంద్రగిరి నియోజకవర్గం తిరుచానూరు పంచాయతీ పరిధిలో ప్రతి ఇంటికీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సంక్రాంతి కానుక పంపిణీ చేశారు. ఈ సంక్రాంతి కానుకను బుధవారం తిరుపతి రూరల్ ఎంపీపీ చెవి రెడ్డి మోహిత్‌రెడ్డి, తిరుచానూరు సర్పంచ్ కె.రామచం ద్రారెడ్డి చేతులమీదుగా అందజేశారు. సర్పంచ్ రామ చంద్రారెడ్డి మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సరికొత్త నూతన ఆలోచనలతో పేద ప్రజలకు ఉపయోగపడే అనేక కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. కార్యక్ర మంలో తిరుచానూరు వార్డు సభ్యులు, వైఎస్‌ఆర్‌సీపీ నేతలు, వలంటీర్లు పాల్గొన్నారు. పంచాయతీ పరిధిలోని పద్మా విశ్వనాథ్‌నగర్, వినాయక నగర్‌లో వైస్ ఎంపీపీ యశోద చేతులమీదుగా ఇంటింటికీ సం క్రాంతి కానుకను అందజేశారు.

ఆకట్టుకుంటున్న డ్వాక్రా బజార్


డ్వాక్రా బజార్‌లో కొనుగోలుదారుల సందడి

తిరుపతి కల్చరల్: నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన డ్వాక్రా బజార్‌కు విశేష స్పందన లభిస్తోం ది. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పలు రాష్ట్రాలకు చెందిన చేనేత వస్త్రాల తయారీ దారులు డ్వాక్రా బజార్‌లో స్టాల్స్ ద్వారా సరసమైన ధరలకు వస్త్రాలు అందిస్తున్నారు. ఈ డ్వాక్రా బజార్‌లో అన్ని రకాల చీరలతోపాటు ఒక గ్రామ్ గోల్డ్ జ్యువలరీ, హైదరాబాద్ పెరల్స్ ఐటమ్స్, మిరిమిట్లు గొలిపే హై ఫ్యాషన్ జ్యువలరీ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. వీటితో పాటు డ్వాక్రా బజార్ సందర్శకులకు ఆటవిడుపు కలిగించే రీతితో వివిధ ఆటవస్తువులతో ఆనం దాన్ని, ఆహ్లాదాన్ని కలిగిస్తున్నాయి. ఈనెల 18వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 9 నుంచి రాత్రి 10 గంటల వరకు నిర్వహించే డ్వాక్రా బజార్‌ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోట దేవకీదేవి, సీహెచ్.మ హేష్ తెలిపారు.

దుర్గమ్మకు కాసుల పేరు


కాసుల పేరును అందజేస్తున్న దాత సావిత్రమ్మ

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై కొ లువై ఉన్న దుర్గమ్మకు తిరుపతికి చెందిన భక్తులు రూ. 2 లక్షల విలువైన బంగారు కాసుల పేరును కానుకగా సమర్పించారు. బుధవారం తిరుపతికి చెందిన ఆర్. సావిత్రమ్మ కుటుంబం అమ్మవారిని దర్శించుకునేందు కు ఇంద్రకీలాద్రికి విచ్చేసింది. ఆలయ అధికారులను కలిసి సుమారు 39 గ్రాముల బంగారంతో తయారుచే యించిన కాసుల పేరును అందజేసింది. అనంతరం దాతలకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం కల్పించారు. వేద పండితుల ఆశీర్వచనం అందివ్వ గా.. అధికారులు దాతలకు అమ్మవారి చిత్రపటం, ప్రసా దాలు, శేషవస్త్రా లను బహూక రించారు.

సమాజాన్ని నడిపించే బాధ్యత యువతదే


యువతకు సందేశమిస్తున్న ఆధ్యాత్మిక గురువు ఎలీలా పారాయణ ప్రభు

చంద్రగిరి: స్వామి వివేకానంద చరిత్రను విశ్లేషించి సమాజాన్ని సన్మార్గంలో నడిపించాల్సిన బాధ్యత యువతదేనని రామకృష్ణ మఠం ఆధ్యాత్మిక గురువు ఎలీలా పారాయణ ప్రభు అన్నారు. స్వామి వివే కానంద జయంతిని పురస్కరించుకుని మండల పరిధిలోని అగరాల ప్రభుత్వ పాలిటెక్నిక్ పాఠశా లలో వారం రోజుల పాటు యువజనోత్సవాలను నిర్వహించారు. చివరి రోజు బుధవారం ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ, యువత పెడ ద్రోవ పడటానికి విరుద్ధమైన అంశాలు ఆకర్షించడా నికి కాచుకుని ఉన్నాయన్నారు. వాటి జోలికి వెళ్లకుం డా నిగ్రహంతో కర్తవ్య నిర్వహణ పట్ల నిబద్ధత చూపాలని సూచించారు. యువత చదువుతోపాటు వ్యాయామం, ఆటలు, క్రమశిక్షణతో మెలగాలని, అప్పుడే శారీరక, మానసిక ఆరోగ్యం సాధ్యమవు తుందని ఆయన తెలిపారు. యువజన ఉత్సవాల్లో భాగంగా కళాశాలలోని విద్యార్థులకు వక్తృత్వ పోటీలు, వ్యాసరచన పోటీలు, పెయింటింగ్, క్రీడ లు, నృత్యం, సంగీత పోటీలు నిర్వహించి వాటిలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుకుమార్ చేతుల మీదుగా బహు మతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఓడీలు నాగేంద్ర, భక్తవత్సలం, అధ్యాపకులు రవికు మార్, ఫణికుమార్, కృష్ణవేణి, శంకర్, నాగమల్లేశ్వర్ రెడ్డి, మోహన కృష్ణ ఇతర అధ్యాపకులు, వలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



గంగిరెద్దు... ఫోన్ పే

మారుతున్న కాలానికి అనుగుణంగా జనం నుంచి సాయం పొందేందుకు గంగిరెద్దుల వారు సైతం డిజిటల్ టెక్నాలజీని అందిపుచ్చుకున్నారు. గంగిరెద్దు తలమీద డిజిటల్ ఫోన్ పే స్కాన్ బోర్డు అమర్చారు. తిరుపతి నగరంలో చేపట్టిన సంక్రాంతి సంబరాల్లో ఈ దృశ్యాన్ని సాక్షి కెమెరా క్లిక్ మనిపించింది.

\- సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి

నేడు నారావారిపల్లికి నారా, నందమూరి కుటుంబాల రాక



చంద్రగిరి: టీడీపీ అధినేత చంద్రబాబు, ఎమ్మెల్యే, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ కుటుంబ సభ్యులు గురువారం నారావారిపల్లికి చేరుకోనున్నట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. సంక్రాంతి పండుగ నేపథ్యంలో చంద్రబాబు, నందమూరి కుటుంబ సభ్యులు రానున్న నేపథ్యంలో వారం రోజులుగా నారావారిపల్లిలో ఏ ర్పాట్లు చేస్తున్నారు. గురువారం మధ్యాహ్నం నారా భువనేశ్వరి, నారా లోకేశ్, నారా బ్రాహ్మణి, అదేరోజు రాత్రికి చంద్రబాబు, బాలకృష్ణ నారావారిపల్లికి చేరు కుంటారని పార్టీ వర్గాలు తెలిపాయి. సంక్రాంతి ఉత్స వాలు, వివిధ క్రీడా పోటీల్లో నారా, నందమూరి కుటుంబాలు పాల్గొంటాయని చెప్పాయి. జిల్లా నలు మూలల నుంచి వచ్చే టీడీపీ నాయకులతో సమావేశా లు నిర్వహించుకునేందుకు స్థానిక కల్యాణ మండపం కోసం అనుమతులు కోరినట్లు తెలుస్తోంది. నాలుగు రోజుల సంబరాల అనంతరం ఈ నెల 15న చంద్ర బాబు, లోకేశ్, బాలయ్య తిరిగి వెళ్లనున్నారు. మిగిలిన కుటుంబ సభ్యులు 16న వెళ్లనున్నట్లు తెలుస్తోంది.

నిరాశ్రయుల కోసమే 'పునరావాసం'


భోజనాన్ని పరిశీలిస్తున్న అంజలీ భరద్వాజ్

తిరుపతి తుడా : కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలు నిరాశ్రయులకు నీడనిస్తు న్నాయని సెంట్రల్ సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ అంజలీభరద్వాజ్ తెలిపారు. బుధవారం తిరుపతి పర సాలవీధిలోని పునరావాస కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. సెంటర్‌లో బస, భోజనం, ఇతర వసతులపై ఆరా తీశారు. అంజలీభరద్వాజ్ మాట్లాడుతూ నిరా శ్రయులకు భరోసా కల్పించేందుకు రాత్రి బస కేం ద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అందులో రెండు పూటలా భోజనం, ప్రాథమిక వైద్యం అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. మరిన్ని పునరావాస కేం ద్రాలను ఏర్పాటు చేసేందుకు కేంద్రప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. ముఖ్యంగా భిక్షా టన చేసేవారి సంఖ్యపై సర్వే చేయనున్నట్లు చెప్పారు. తిరుపతి సెంటర్‌లో నాణ్యమైన వసతులు కల్పిస్తు న్నారని ప్రశంసించారు. కార్యక్రమంలో ఏపీ సోషల్ వెల్ఫేర్ ప్రత్యేక కార్యదర్శి జయలక్ష్మి, కార్పొరేషన్ కమిషనర్ అనుపమ అంజలి, డిప్యూటీ కమిషనర్ చం ద్రమౌళేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

స్నేహ పూర్వక క్రికెట్ టోర్నీ విజేత సోనీ స్ట్రైకర్స్


బహుమతి అందుకుంటున్న సోనీ స్ట్రైకర్స్ జట్టు

తిరుపతి కల్చరల్: తిరుపతి తిరుమల ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ స్నేహ పూర్వక క్రికెట్ టోర్నమెంట్ పోటీలో సోనీ స్ట్రైకర్స్ జట్టు విజేతగా నిలిచింది. వెట ర్నరీ యూనివర్సిటీ గ్రౌండ్‌లో బుధవారం నిర్వహించిన టోర్నమెంట్‌లో చంద్రగిరి, తిరుమల, తిరుపతి, రేణిగుంటకు చెందిన సుమారు 6 ఫొటోగ్రాఫర్స్ జట్లు పాల్గొన్నాయి. విజేతగా నిలిచిన జట్టుకు ఈస్ట్ ఎస్‌ఐ నాగేంద్రబాబు చేతుల మీదుగా కప్‌తో పాటు రూ.10 వేలు నగదు బహుమ తిని అందజేశారు. కెనాన్ వారియర్స్ జట్టుకు కప్‌తో పాటు రూ.5 వేలు నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు మోహన్ రాజ్, అమర్‌నాథ్, రాజేష్, సునీల్, శరత్, సతీష్, హరి, బాలాజి, ఆనంద్‌తో పాటు ఫొటో, వీడియో గ్రాఫర్‌లు, అనుబంధ వృత్తిదారులు పాల్గొన్నారు.

కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

తిరుపతి కల్చరల్: అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటుచేయాలని సీపీ ఎం నాయకుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు పి.మధు డిమాండ్‌చేశారు. తిరుపతి యశోదనగర్‌లోని ఎంబీ భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో గిట్టుబాటు ధర లేక రైతులు అవస్థలు పడు తున్నారని, వారికి నాణ్యమైన విత్తనాలు ఇచ్చి ఆదుకోవాలన్నారు. టీటీడీ అటవీ కార్మికులు 800 రోజులుగా ఆందోళన చేస్తుంటే యాజమాన్యం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం శోచనీయమన్నారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వి.నాగరాజు, కార్యదర్శి వర్గ సభ్యుడు కందారపు మురళి పాల్గొన్నారు.

రైతులు సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలి

ఎర్రావారిపాళెం: గ్రామీణ ప్రాంతంలోని రైతులు సబ్సిడీ పథకాలు సద్విని యోగం చేసుకుని వ్యవసాయంలో రాణించాలని ఉద్యానవన శాఖ అధికారి శివకుమారి పిలుపునిచ్చారు. మండలంలోని ఉస్తికాయలపెంట గ్రామపంచాయతీలో ఆమె బుధవారం పర్యటించారు. సూక్ష్మ నీటి పథకం కింద సబ్సిడీతో డ్రిప్, స్ప్రింక్లర్లు కావలసిన రైతులు ఆర్బీ కేలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని శివకుమారి తెలిపారు. ఇదివరకే అమ ర్చుకొని ఏడు సంవత్సరాలు పూర్తయిన ప్రతి రైతూ తిరిగి బిందు/ తుంపర సేద్య పరికరాల మంజూరుకు అర్హులని పేర్కొన్నారు. కావ లసిన రైతులు తమ డాక్యుమెంట్లతో సచివాలయంలో సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆశా వర్కర్ల సంఘం జిల్లా కమిటీ ఎంపిక

తిరుపతి కల్చరల్ : ఆశా వర్కర్ల సంఘం జిల్లా కమిటీని బుధవారం ఎం పిక చేసినట్లు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాధాకృష్ణ తెలి పారు. గౌరవాధ్యక్షుడిగా సీహెచ్ శివకుమార్, అధ్యక్షులుగా హేమావతి, ప్రధాన కార్యదర్శిగా ఎ.చాముండేశ్వరి, ఉపాధ్యక్షులుగా లక్ష్మీ, వాణి, ఎస్.పెంచలమ్మ, లీలావతి, సహాయ కార్యదర్శులుగా మారెమ్మ, బిం దు, సుకన్య, నవనీత, కోశాధికారిగా కోలా ప్రేమ, వర్కింగ్ ప్రెసిడెం ట్‌గా ధనలక్ష్మి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ప్రసన్నతో పాటు 13 మంది ఆఫీస్ బేరర్స్, 19 మంది సభ్యులు ఎంపికైనట్లు వివరించారు.

క్యాన్సర్‌పై అవగాహన సదస్సు

భాకరాపేట:పెద్దిరెడ్డి భాస్కర్‌రెడ్డి ట్రస్ట్, కుందా ప్రభావతమ్మ మెమో రియల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం శ్రీవేంకటేశ్వర ఇన్ స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ అండ్ రీసెర్చ్ సెంటర్ వారు క్యాన్సర్‌పై అవ గాహన సదస్సు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన వైద్యశిబి రంలో 118 మందికి పరీక్షలు చేశారు. నోరు, రొమ్ము , గర్భాశయ ముఖద్వార సమస్యలతో ఎవరైనా బాధపడుతుంటే వెంటనే స్క్రీనిం గ్ పరీక్ష చేయించుకోవాలని సూచించారు. తిరుపతిలోని స్విమ్స్ క్యాన్సర్ హాస్పిటల్‌లో తక్కువ ఫీజుతో వైద్య సేవలు అందిస్తున్నట్లు ప్రోగ్రామ్ కో–ఆర్డినేటర్ రెడ్డి కుమారి తెలిపారు. సదస్సులో డాక్టర్ భార్గవ్, స్టాఫ్ నర్స్ మెహతాజ్, టెక్నీషియన్ చైతన్య పాల్గొన్నారు.





పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు


తిరుమల ఎస్వీ హైస్కూల్లో సంబరాలు


ఎంజీఎం నగరపాలక పాఠశాలలో..


పాకాల: విజేతలతో లయన్స్‌క్లబ్ సభ్యులు

తిరుపతి ఎడ్యుకేషన్ : తిరుపతిలోని వివిధ పాఠ శాలల్లో బుధవారం సంక్రాంతి సంబరాలను విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ముంద స్తుగా జరుపుకున్నారు. విద్యార్థులు హరిదాసు, గంగిరెద్దుల, దేవతామూర్తుల వేషధారణలతో సందడి చేశారు. సంప్రదాయ దుస్తులతో భోగి మంటలు వేసి పొంగళ్లు పెట్టారు. గొబ్బెమ్మల పాటలతో గౌరమ్మకు పూజలు చేశారు. ఎంజీఎం నగరపాలక ఉన్నత పాఠశాలలో స్థానిక కార్పొరే టర్ శాలిని మహేష్‌రెడ్డి దంపతులు ముఖ్యఅతి థిగా హాజరై విద్యార్థులను భోగి పండ్లు వేసి ఆశీ ర్వదించారు. సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.

బ్లూమింగ్ బడ్స్ పాఠశాలలో వేడుకలు

చంద్రగిరి: స్థానిక ఆర్‌ఎఫ్ రోడ్డులోని బ్లూమింగ్ బడ్స్ పాఠశాలలో బుధవారం ముం దస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సంప్రదాయ వస్త్రాధారణలో పాల్గొని వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల చైర్మన్ హితేంద్రనాథ్ రెడ్డి మాట్లా డుతూ మన పెద్దలను స్మరించుకోవడంతో పాటు పశువులను దైవాలుగా భావించి వాటికి ప్రత్యేక పూజలు చేయడం మన హిందూ సం స్కృతికి ప్రతీక అన్నారు.

సంక్రాంతి ముగ్గుల పోటీలు

పాకాల : మండలంలోని కె.వడ్డేపల్లి జెడ్పీ హైస్కూల్ ఆవరణలో సంక్రాంతి ముగ్గుల పోటీ లను నిర్వహించారు. బుధవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మహిళలకు ఈ పోటీలను నిర్వహించి బహుమతులను ప్రదానం చేశారు. స్థానిక బీసీ కాలనీకి చెందిన లహరి, కె.వేడ్డపల్లికి చెందిన శిల్ప, జి.స్వాతి ప్రథమ, ద్వితీయ, తృ తీయ బహుమతులను పొందారు. వీరితో పాటు 22 మందికి ప్రోత్సాహక బహుమతులను అంద జేశారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు రఘునాథనా యుడు, కార్యదర్శి విజయబాబు, కోశాధికారి యాసానుల్లా పాల్గొన్నారు.

తిరుమల ఎస్వీ హైస్కూల్లో

తిరుమల: తిరుమల ఎస్వీ హైస్కూల్లో ముం దస్తు సంక్రాంతి వేడుకలు బుధవారం నిర్వ హించారు. స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో తెలుగు సంప్ర దాయం ప్రకారం సంక్రాంతి పండుగను ఎలా జరుపుకోవాలి దాని పై విద్యార్థులకు వివరిం చారు. దీంతో విద్యార్థులు పలు సంప్రదాయ వస్త్రధారణలో పాఠశాలకు హాజరై, సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్నారు.

'భాష్యం'లో సంక్రాంతి సంబరాలు

తిరుపతి ఎడ్యుకేషన్ : స్థానిక ధనలక్ష్మీనగర్‌లోని భాష్యం పాఠశాలలో బుధవారం సంక్రాంతి సం బరాలు నిర్వహించారు. విద్యార్థులు, తల్లిదండ్రు లకు ముగ్గులు, గాలిపటం ఎగురవేయడంలో పోటీలు నిర్వహించారు. పిల్లలు గోదాదేవి, హరి దాసు వేషధారణలో భోగిమంట చుట్టూ ప్రద ర్శించిన నృత్యం ఆకట్టుకుంది. భాష్యం జోనల్ ఇన్‌చార్జ్ లక్ష్మణ్ మాట్లాడుతూ సంక్రాంతి వైభ వాన్ని కన్నులకుకట్టినట్లు ఆవిష్కరించారని విద్యా ర్థులను అభినందించారు. అనంతరం పోటీల్లో విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు.


బ్లూమింగ్ బడ్స్ పాఠశాలలో


రత్నం గ్లోబల్ స్కూల్లో ..


భాష్యం స్కూల్లో

